# <u>పత్రికా ప్రకటన</u>

తేది.22.11.2017.

## <u>అగ్రిగోల్డ్ పత్రాల నమోదు</u>

అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన ఏజెంట్లు ఎవరైతే అగ్రిగోల్డ్ డిపాజిట్ దార్లకు డబ్బులు కట్టించుకున్నారో, అట్టి అగ్రిగోల్డ్ ఏజెంట్‌లు విజయవాడ, బందరు రోడ్డులో గల పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లయందు తమ యొక్క వివరాలను నమోదు చేసుకొనుట ప్రారంభించబడినది. విజయవాడ సిటీ పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. కావున అగ్రిగోల్డ్ ఏజెంట్లు తమ వివరాలు నమోదు చేసుకొనుటకు ఈ క్రింది తెలిపిన పత్రములు తీసుకొనిరావలెను. 1) ఒరిజినల్ డిపాజిటరు లెటర్ (ఏజెంట్ డిపాజిటర్‌కు చెల్లించిన డబ్బుల వివరములు గల ధృవపత్రము), 2) డిపాజిటరు బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజి జిరాక్స్ కాఫీ, 3) డిపాజిటరు ఆదార్ కార్డు జిరాక్స్ కాఫీ, 4) డిపాజిటరు ఒరిజినల్ బాండు మరియు బాండులు, 5) డిపాజిటరు ఒరిజినల్ రశీదు మరియు రశీదులు, 6) ఏజెంట్ యకౌంట్ ఒరిజినల్ బ్యాక్ పాస్ బుక్, ఆదార్ కార్డ్ మరియు వాటి నకళ్ళను పరిశీలన చేయించుకొని, నకళ్ళును ప్రత్యేక కౌంటర్ల యందు వశపరచవలెను. పైన పేర్కొన్న ఏ డాక్యుమెంట్ తీసుకొని రాకపోయిన నమోదు ప్రక్రియ తిరస్కిరించబడును. కావున అగ్రిగోల్డ్ ఏజెంట్లు గమనించగలరు.

అగ్రిగోల్డ్ వివరాలు నమోదు చేసుకొనువారు త్వరిత గతిని వచ్చి నమోదు చేసుకోవలసినదిగా తెలియచేయడమైనది.

--××--